# జమీన్ రైతు

సంపుటి 31 : సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు : సంపాదకుడు :: నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 20

## హైదరాబాద్ లేఖ

*** మా విలేకరి ***

### అసిఫ్‌నగర్ ఫలితం

ప్రజలు కాంగ్రెసుపట్ల భక్తివిశ్వాసాలు కల్గి వున్నారనడానికి ఇందురు నియోజకవర్గం ఉప ఎన్నిక ఫలితమే తార్కాణమని రాష్ట్ర కాంగ్రెసు నాయకులు ఖమ్మం మహాసభలో పదే పదే ప్రకటించారు. ముఖ్యమంత్రిగారు ఒక అడుగు ముందుకుపోయి రాష్ట్రంలో అసలు ప్రతిపక్షమంటూ ఒకటి వుందా అని సందేహం వెలిబుచ్చారు. ఇందురు ఎన్నికలో మేధావులు కాంగ్రెసుకు ఓటు చేయలేదు. వారికి తగు జ్ఞానోదయం చేయవలసిన బాధ్యత కాంగ్రెసు కార్యకర్తలపైన ఉందని గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రసంగించారు. ఇలా ప్రకటనలు చేసినవారికి అసిఫ్‌నగర్ నియోజక వర్గంలో జరిగిన ఎన్నికలఫలితం ఆశాభంగాన్ని కలిగించి వుంటుంది.

ఇందురు ఎన్నికలో ప్రతిపక్షాలు, ముఖ్యంగా ప్రజాస్వామిక పక్షంవారు, తమ ప్రతిష్టను ఒడ్డి, ఓడినమాట నిజం. కాని అక్కడ కాంగ్రెసు గెలవడం అంతవరకీ ఆశ్చర్యకరమైనది కాదు. ఆ స్థానం అసలు కాంగ్రెసుది. అసిఫ్‌నగర్‌లో ప్రభుత్వాధికారం, కాంగ్రెసు సంస్థ బలం కలబడి కాంగ్రెసు అభ్యర్థికి సహాయం చేయలేకపోయినవి.

అసిఫ్‌నగర్‌లో ఈసారి కాంగ్రెసు అభ్యర్థి హైదరాబాదు నగర కాంగ్రెసు సంఘ కార్యదర్శి. ప్రముఖమైన వ్యాపార కుటుంబానికి చెందిన అడ్వొకేటు. తను గెలిస్తే శాసనసభ్యుడుగా తనకు లభించే జీతవాన్ని అలవెన్సును నియోజక వర్గంలోని పేదజల శ్రేయస్సుకోసం వినియోగిస్తానని ప్రకటించారు. కాంగ్రెసుసంస్థ, ప్రభుత్వం ఈ ఎన్నికను ఏ విధంగానైనా గెలిచితీరాలనే సంకల్పంతో హైదరాబాదు ప్రజల సమస్యలపట్ల ప్రత్యేకశ్రద్ధ చూపారు. కోటి రూపాయల పెట్టుబడితో నగరంలో నిర్వ్యాపారతను తొలగించేటందుకు వి. వి. రాజుగారి అధ్యక్షంలో ప్రదేశ కాంగ్రెసు ఒక పథకాన్ని తయారుచేసింది. ఈ పథకానికి ముఖ్యమంత్రి ఆశీర్వాదం లభించింది. రెండేళ్లనుంచి ప్రజలు మొరపెట్టుకొంటున్నా గమనించని ముఖ్యమంత్రి జంటనగరాలలో చౌకదుకాణాలు పెట్టిస్తామనీ, అందుకోసం లక్ష టన్నుల బియ్యం సరఫరాకోసం మిల్లర్లతో ఒప్పందం చేసుకున్నామనీ, అసిఫ్‌నగర్ నియోజకవర్గంలో పోలింగుకు నాలుగురోజులు ముందుగా ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ, మొదటిసారిగా వెల్లడించారు. అంటే ఈ ఎన్నికను గెలవడం ఎంత అవసరమని రాష్ట్రకాంగ్రెసు నాయకత్వం భావించిందో ఊహించవచ్చు.

ఇలాంటి రాజకీయమైన దృక్పథంతోనే కాక అసలు ప్రజాస్వామ్యం దృష్టితోకూడా ఈ ఎన్నిక ముఖ్యమైనది. ఇటీవల భారత ఎన్నికల కమిషనర్ శ్రీ సుకుమారసేన్ బొంబాయిలో ప్రసంగిస్తూ, "ఎన్నికలకోసం అభ్యర్థిచేసే ఖర్చులకే ప్రస్తుతం పరిమితివుంది. కాని అభ్యర్థి తరఫున రాజకీయపార్టీలు పెట్టే ఖర్చుపైనకూడా పరిమితి విధించాలి. లేకపోతే ధనం, సంపదకలవారి అండవున్న అభ్యర్థులుమాత్రమే ఎన్నికలలో పాల్గొని గెలవగలుగుతారు. ఇందువల్ల ప్రజల్లో ప్రజాస్వామ్యమంటే, ఎన్నికలంటే విశ్వాసం సన్నగిల్లుతున్నది. ఇలాంటి పరిమితి లేకపోవడం భారత ఎన్నికల చట్టాలలో ప్రధానమైన లోపం" అని ఆయన చెప్పారు.

ప్రస్తుత ఎన్నికలో విజయం సాధించిన రామచంద్రరావుగారు హైదరాబాదు ప్రజలకు చిరపరిచితులైన ప్రజాహిత కార్యకర్త. బసవరాజాగారు ఇంకా రాజకీయాల్లో ప్రవేశించక మునుపే, హైదరాబాదు చరిత్రలో మరువరాని వందేమాతరం ఉద్యమంలో వీరోచితమైన పాత్ర నిర్వహించి, ఇప్పటికీ "వందేమాతరం" రామచంద్రరావు అని

—తరువాయి 6-వ పేజీలో



గూడూరు శాసనసభ్యులు, ప్రముఖ మైకావ్యాపారులైన శ్రీ పెల్లేటి గోపాల కృష్ణారెడ్డిగారు 11 తేది ప్రపంచ పర్యటనకు బయలుదేరి పోయారు. అమెరికా, ఇంగ్లండు, జర్మనీ, హాలెండు, ఫ్రాన్సు, జపాను, మలయా వగైరా అన్నిదేశాలలో వారు పర్యటించగలరు. శ్రీ పి. సి. సుబ్బారెడ్డి, గూడూరు మైకావ్యాపారులు పెక్కుమంది మద్రాసు మీనంబాకం విమానాశ్రయంలో శ్రీ గోపాలకృష్ణారెడ్డిగారికి వీడ్కోలిచ్చినప్పటి చిత్రం యిది.

## భావతరంగాలు

**** మా రాజకీయ పరిశీలకుడు ****

పి. వి. జి. రాజాగారు తాను రాజకీయాల నుండి విరమిస్తాననలేదని ఒక వార్త. అలా ప్రకటించడం పత్రికలవారిపొరపాటనికూడా ఒక అపవాదు. రాజాగారు 17 తేది జరుగబోయే డెమొక్రటిక్ – సోషలిస్టు – ప్రజా సోషలిస్టు – ప్రజాపార్టీ సంయుక్త సమావేశంలో పాల్గొనబోతున్నారనికూడా అంటున్నారు. అందువల్ల విజయనగరంరాజాగారు రాజకీయాలనుండి నిష్క్రమించడం లేదనేది తేలిపోయింది.

రాజకీయ నాయకులు తొందరపాటులో, ఉద్రేకంలో, మైమరపులో ఏదో మాట్లాడి వేస్తారు, అది పత్రికలవారు వ్రాసుకొని ప్రకటిస్తే, దానిమీద విమర్శలు, దెప్పులు రాకుంటేసరి, అలాంటిదేదైనా సంభవిస్తే, రాజకీయనాయకులందరికీ తెలిసిన ఉపాయం ఒక్కటే ఒకటి – పత్రికలలో ప్రకటించబడింది తప్పుఅని అనింద వారిమీద వేయడం. ఈ బాధ్యం, పై నాయకుని నుండి క్రింది సేనవరకు కనబడుతుంది. అలాంటి సంఘటన వచ్చినపుడు పత్రికలవారు తమ పొరపాటు ఏమాత్రంలేదని రుజువుచేసుకోవడం అవసరం గదా!

* * *

ఆంధ్రలో కాంగ్రెసేతర – కమ్యూనిస్టేతర పక్షసంఘటన ఏర్పడడం ఖాయమైనట్లే వుంది. 17 తేది విజయవాడలో జరుగబోవు సమావేశంలో సోషలిస్టు డెమొక్రటిక్ పార్టీ అవతరణ జరుగవచ్చు. ఇటు విజయనగరం రాజాగారి సోషలిజము, అటు చెన్నారెడ్డి, లచ్చన్న డెమొక్రసీల మిశ్రమ ఫలమే యీ క్రొత్తపార్టీ.

ఆంధ్రలో రాజకీయాలు చాల విచిత్రంగా వున్నవి. ఈ విషయంలో ఒక్క ఆంధ్రనే నిందించడానికి లేదు; భారత రాజకీయ వాతావరణమే చాల అసహజంగా వున్నది.

—తరువాయి 6 వ పేజీలో



# చిత్రజగత్

'భద్రం' సమీక్ష

## తాతినేనివారి స్థాయిలోలేని చిత్రం

## ★★★ ఇల్లరికం ★★★

'మేపుకూగా వాడవా' అంటే మంద నంతా బండలదగ్గిర తోలుకుపోయి జాగ్రత్త చేసేవాళ్లకరకంఅల్లుళ్ళు. ఆ క్రమమూ రాలేకుండా ఒక్కటవ్వా మిగల్చకుండా కాబట్టి మొదటి వాడికి మందంతా దానంచేసి పుణ్యంకట్టు కొనేది ఇంకొకరకం. గ్లాసెడు పాలైనా పుచ్చు కోకుండా మందని మేపి పెంచేదింకోరకం. ఈ అల్లుళ్ళనుబట్టే వారి మామలుకూడాను.

ఈ రకరకాల అల్లుళ్ళ, వారి మామల తీరి తాలమీదికి తాతినేని ప్రకాశరావుగారు తిప్పిన రంగుభూతద్దం 'ఇల్లరికం'.

ఆ భూతద్దానికి ఏరంగు వేయాలో మాత్రం, చివరదాకా తాతినేని ప్రకాశరావుగారు తేల్చుకోలేక పోవడం, 'ఇల్లరికం'లో అయోమయానికి ఒక కారణం. అడుగడుక్కీ అద్దకొట్లు తగులుతుంటే ఎటువైపు తిరగాలో వారు తెమల్చుకోలేకపోవడం, దాంట్లోని అసంబద్ధతకింకో కారణం. వారు చేరదలచుకున్న ఊరికి (మీ తేలుకి) 'షడీదారి' అని అర్థం వచ్చిన ప్రతివాడూ చెప్పినమాటను వారు వింటుండటం, ఇల్లరికం ఎత్తిన దశావతారాలకి మరో కారణం.



దక్షిణ భారత ఫిలిం ఛేంబర్ ఆఫ్ కామర్సు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన విజయా అధిపతి

శ్రీ బి. నాగిరెడ్డి.

విధీ విరామంలేకుండా, క్రమం తప్పకుండా, వారానికొకటి వంతున మన మద్రాసు స్టూడియోలు, యంత్రాల్లా తయారు చేసే అన్ని చిత్రాలమాదిరే 'ఇల్లరికం'కూడా; 'అనగా, అనగా ఓ అబ్బాయి, ఓ అమ్మాయి. వాళ్ళోకోజు ఓచోట కలుసుకొని, ఓపాట పాడుకొని, ప్రేమించుకున్నారు అంటూ ప్రారంభమయింది. సరిగ్గా అక్కడే వచ్చింది మొదటి చిక్కు. అందాకా వచ్చేసరికి ఈ కథ ఇదివరకే ఎక్కడో విన్నట్టిలా ఉందని అనుమానం తోచింది ప్రకాశరావుగారికి. అంచేత బాగా ఆలోచించి, భూతద్దం రంగు మార్చేశారు. సాహసించి రెండోరీల్లోనే అమ్మాయిని, అబ్బాయిని, ఓఇంటివారినిచేసి పుణ్యం కట్టుకున్నారు. ఇప్పుడు మామూలు పద్ధతుల యితేఏంచేసేవారు? ఒకఇంటివాళ్లయినఅబ్బాయిని అమ్మాయిని ఏ ఇల్లో ఉండాలా అని తర్కించి, అనవాయితీ ప్రకారం, వారిద్దరినీ అమ్మాయి అత్తవారింట్లో ఉంచి, ఆ చిన్నారిని అష్టకష్టాలకు గురిచేసేవారు. కాని ప్రకాశరావుగారు మాత్రం క్రొత్త రకంగా ప్రారంభించి, స్వతంత్ర చిత్రంగా సాగించి, ఫామిలీ డ్రామాగా సినిమాని పూర్తి చేశారు. ఓక్షణ్ణి, కొత్తదనం కొల్లలుగా తీర్చిదిద్దకొన్నవారు. అంచేత, ఆలోచించి, 'ఛీ! నలుగురితోపాటే అనుకుంటే ఏంలాభం' అనుకొని, ఈసారి అబ్బాయిచేతనే అత్తగారింట్లో మకాంపెట్టించారు. అక్కడ ఆ కుర్రాణ్ణి నానా అవస్థలూ పెట్టారు. సాధారణంగా ఎంతో అప్రయోజకుడయితేతప్ప ఎవరూ కిక్కురుమనకుండా అనుభవించని యీ కష్టాలన్నిటినీ ఆ అబ్బాయి తెలుగుసినిమా హీరో అయిన పాపంచేత నోరు మెదపకుండా, పేరు మోసిన పతివ్రతలుకూడా అసూయపడేలా అనుభవించాడు. కాని, హీరో రేలంగి కాదు, పేకేటి కాదు, బాలకృష్ణ కాదు - అక్కినేని నాగేశ్వరరావు. అంచేత, ఆ అబ్బాయి, అత్తవారింటి అవస్థలన్నీ, ధైర్యం, ఓర్పు, సహనం అంటే ఇదీ అని మొహంమీద మనకందరికీ కనపడేలా రాణించి అనుభవించాడు. ఇంటర్వెల్ దాకా, తాతినేని ప్రకాశరావుగారు చిక్కులు, ముళ్లు వేస్తుంటే, అయినా ఈ ఆటలెంతకాలంలే, న్యాయం గెలవదా, మూడు గంటల తరువాతయినా అభయం లేదా రాకపోతుందా అని ఊరుకున్నారు. ఇంటర్వల్ తరువాత, మిగిలిన పాత్రలు, తమ మాటలు మాట్లాడ్డం మానేసి, సన్నివేశాల కతక్కుపోయినా, అనుద్రగారి మాటలు మాట్లాడుతున్నాయని, చచ్చిపోవాల్సిన వారందరూ చచ్చిపోయి చాలాసేపయిందనీ, దుష్టుల దురాగతాలు అన్నీ అయిపోవచ్చాయనీ గుర్తించి, శేషం మార్చేసి, 'ఇకలాభంలేదు, ఈ రకం వాటికీ రోజులు నిండుకున్నాయ'ని హాలీవుడ్ వాళ్లు కూడా ఓ పుష్కరం క్రితం తీయడం మానేసిన తరహాచిత్రాల్లో హీరోలా తయారయి చిక్కులన్నీ ముళ్లు విప్పాడు.

చిత్రం ప్రారంభమయిన తక్షణానికీ, ఎవరివాటా వారు పుచ్చుకొనేందుకు పాత్రలంతా ఓసారి స్టేజీమీదకొచ్చేసరికి, వారిలో చచ్చిపోయి తప్పిపోయిన వాళ్ళతోపాటు సమాజశ్రేయం, వాస్తవికత, ఇత్యాది పనికిరాని, దమ్మిడీకేని లక్షణాలుకూడా తప్పుకున్నాయని మనలో కొందరం గుర్తించి బాధపడతాం. అయితే అసలు మనం సినిమాలో చూసేది వాటికోసం కాకపోతేమాత్రం, చలపతిరావుగారి సంగీతం, బొంబాయినుంచి పట్టపగలే అంతా చూస్తూండగానే ఎత్తుకొచ్చిందనీ; నాగేశ్వరరావు మునుగు పగ్గరా తగిలించుకొని గంతులేస్తుంటే, ఆయన మీద, ప్రకాశరావుగారిమీదా అందాకా మనకున్న అభిమానం ఒక్కసారి పాసిపోయిందనీ; 'గుమ్మడి నటనలో అలవాటుకే పైచేయనిపించిందని; జమున 'పతాక సన్నివేశాల'లో నటిస్తున్నప్పుడు ఆమె పడ్డ శ్రమచూస్తుంటే ఏడవాల్సినచోట నవ్వువచ్చిందనీ; రేలంగి, రమణారెడ్డిగార్ల ఉపకథ పెట్టిన చక్కిలిగింతలు, పావలాక్లాసు కంటే ముందుకు రాలేక పోయాయనీ మర్చిపోతాం.

మందిపేర్లు, మెచ్చుకునేపేర్లు మినహా ఇంకేపేరుతో పిలిచినా పలికేచిత్రం ఇల్లరికం, తాతినేని ప్రకాశరావుగారిలో, మన మెచ్చరం అనుకొని పరివర్తన–పతనం పైప్రతి.



స్వస్తిశ్రీవారి 'రేచుక్క పగటిచుక్క' చిత్రంలో యన్. టి. రామారావు


### గూడూరు మునిసిపాలిటీవారి
## టెండరు నోటీసు

* * *

గూడూరు మునిసిపాలిటీకి 1959–60 సంవత్సరమునకు పబ్లిక్ హెల్తు - యింజనీరింగు శాఖలకు కావలసిన సామానులున్నూ, స్టేషనరీ, కిరసనాయిలు, వీధిలాంతర్లు వగైరా సప్లయిలు కున్నూ - ప్రింటింగు మరి యితర చిల్లర సర్వీసులకున్నూ సీలు వేసిన టెండర్లు నియమిత ఫారములో 20–5–1959 తేదీ సాయంత్రము 4 గంటలవరకు మునిసిపల్ కమీషనరు గారిచే గాని లేక వారి అనుమతిపొందిన వారిచేగాని తీసుకొనబడును. చెల్లించవలసిన ధరావత్తు సైతము మరి యితర వివరములను ఆఫీసు పని చేయు కాలములో తెలిసికొనవచ్చును. షెడ్యూలును కోరిన టెండరుదారునికి సప్లయి చేయబడును.

—కమీషనరు.

మునిసిపల్ ఆఫీసు, గూడూరు.

5–5–1959.

### దోశా డి॥ ము॥ కోర్టులో
O. S. 42 of 58. E. P. 21 of 59.

సముద్రాల వెంకటశెట్టి —వాది.

కొత్రికె వెంకయ్యవగైరాలు —ప్రతివాదులు.

యీ నెంబరులోని వారి డిక్రీ మొత్తము వగైరాలు రాబట్టుకొనుటకుగాను ప్రతివాదులలోకు స్థిరాస్తిని యాలముకోరగా అందుపైన పైకోర్టువారు 4–6–59 తేదిన వేలము వేయుదురు. కావలసినవారువచ్చి పాటలుచేసి తీసుకొనవచ్చును. ఇక్కివివరం వాది అడ్వకేటు గారి ఆఫీసులో చిరాకించవలెను.

—ఆర్. వి. సుబ్బయ్య - వాదిఅడ్వకేటు.

## అర్చకుడు కావలెను

* * * *


నెల్లూరుతాలూకా, కొలూరు గ్రామములో వెంచేసియుండు శ్రీ కంకాళమ్మ దేవస్థానమునకు అర్చకుడు కావలెను. యోగ్యతలతోటి దరఖాస్తులు పంపుకోవలెను. లేదా స్వయంగా సంప్రదించవచ్చు.

— తిక్కవరపు వెంకటరమణారెడ్డి,

మేనేజింగు ట్రస్టీ.

కొలూరుపోస్టు - నెల్లూరు తా॥

## సంతృప్తిని సౌందర్యాన్నీ రెంటినీ ఇవ్వగలరు




గుండాల

వెంకట సుబ్బారెడ్డి అండ్ సన్సు

నగల వర్తకులు

చిన్నబజారు—నెల్లూరు




పాలమాను మైకా

మైన (risk) పాలు. చిక్కినప్పుడు పెద్ద మైకాలు. (ఉమామహేశ్వర.)

పరిశ్రమ చాటున పెద్ద అఘాతంవుంది. పరిశ్రమకు స్వర్ణయుగం గతించినట్లున్నది. గడ్డుకాలంలోవున్నాం. ఒకప్రక్క కృత్రిమ బంగారం (Synthetic) కొరకు అన్వేషణ జరుగుచున్నది. వేరొకప్రక్క చౌకబారు మైకాను మార్కెటు కోరుతున్నది. ఇంకొకదిశ కూలిరేట్లు పెరిగిపోవడం, పనిపాటవం తగ్గిపోవడం, పనివారికి యజమానులకు సౌహార్ద్రం నశించడం పొడచూపుతున్నది. మనుజశక్తికి తోడు యాంత్రికశక్తి వృద్ధిచేసుకొని నేర్పరులైన పనివారిచేత వుత్పత్తిపెంచుకోనిదే గిట్టింపుకాని రోజులు. గిరాకీవున్నప్పుడు లేనప్పుడు కూడా వుత్పత్తిదారులే దేశీయ విదేశీయ మార్కెట్లును అదుపులో వుంచుకోనిదే పరిశ్రమ దెబ్బతింటుంది. చాలిచాలని పెట్టుబడి, ముందు ఒప్పందం పరిశ్రమని బలహీనపరుస్తున్నవి. వేలు వేలు పండించుకోవాలి. గెలిచినదా లక్షలు. ఓటమి యెక్కువ. తెలిసో తెలియకో నా అభిప్రాయాలు పెద్దలముందు వుంచాను. పొరపాట్లూ వుంటవి. క్షమించమని విరమిస్తున్నాను.

---

## ఇదీ లోకవృత్తం

(3వ పేజీ తరువాయి)

చాల జాగ్రత్త పడుతున్నవి. ఇవి ప్రకటించిన సాంకేతిక పెంకటి ఒకకోటి 20 లక్షలు అమ్ముడుపోయినవి.

స్వేచ్ఛగల జర్మనీ ఈ సమితుల ఆశయం. అందువల్లనే ఇవి ప. జర్మనీలో ఏర్పడినవి. కాని తూర్పు జర్మనీలో ఈ ఆశయంతో ఏకీభవించేవారు లేకున్నారు. అంతేగాక తూర్పునకంటె పడమర సౌఖ్యమెక్కువ. అందువల్ల ఈ ఏకజర్మనీ ఉద్యమమే వృద్ధికెంది జర్మనీ భవిష్యత్తును దిద్దవచ్చును.

పూర్వం, ప్రథమ ప్రపంచ యుద్ధానంతరం విజేతలు జర్మనీని అణచినపుడు, ఆ దేశం హిట్లర్ పాలబడినది. హిట్లర్ దుర్మార్గం హిట్లరును, జర్మనీను పాతమార్చినది. కాని విజేతల నడవడికలన హిట్లరుకు విజృంభించే అవకాశం కలిగింది.

అట్లే, యిప్పుడు రష్యన్లు — ఇతర విజేతలు (ద్వితీయ ప్రపంచయుద్ధానంతర విజేతలు) మరల అణచితే, ఏకజర్మనీ ఉద్యమనాయకులెవరో విజృంభించి జర్మనీ సమస్యకు కారకులవుతారేమో?

---

ఇరాక్‌లో కదలికలు మళ్లీ మొదలా? ప్రక్కనున్న కువైట్ (నూనెరాశి పుష్కలంగా వుండేదేశం) ఇరాక్ వలన మ్రింగుడు పడబోతున్నదని ఆందోళన కలిగింది. ఒప్పందం ప్రకారం ఆదేశానికి రక్షణ నియమలసిన బ్రిటిష్ వారు అత్యవసర పరిస్థితికి సంసిద్ధమైనారు. కాని అట్టి ఆపాయం యింకలో లేదని తేలింది. రష్యన్లు కూడా అంతపని యిప్పుడు వద్దన్నారట.

కాని ఇరాక్‌లోపలనే, మళ్లీ రాజకీయంగా మారణకాండ్యం ఆరంభమవుతున్నదని కొందరి అనుమానం. ఈసారి ప్రభుత్వానికి అండదండలనిచ్చిన కూటమి రావాలనే నినాదం లేచింది. ఆ కలయికలో 'పరిజనుల తిరుగుబాటు కలుపుకుంటే' ప్రకారం ప్రముఖపాత్ర తమకు రావలసిందని కమ్యూనిస్టు లంటున్నారట. ఆ విధంగా ప్రచారం సాగిస్తున్నారట. కాసిం ఇందుకు అంగీకరిస్తే తమవాడై వుంటాడు. పాశ్చాత్యుల ఒత్తిడికి లొంగిపోతే కాస్త కుడిఎడమగా తమకు స్థానాలిచ్చినా కరవాలేదు.

ఇరాక్ 'పీపిల్స్ కోర్టు' (నియంతలు, నియంతల సభ్యులు వుండేచోట ఇటువంటి కోర్టులుండక తప్పదు) అధ్యక్షుడు 'నజర్ తన రాజ్యానికి ఒరగబెట్టిన దేమిటి'ని బహిరంగంగా సవాల్ చేస్తున్నాడు. ఫరూక్ రాజ్యం పోయినతర్వాత ఈజిప్టు ప్రజలు నజర్ రాజ్యంలో సుఖపడిందేమిటి? అని ఆయన ప్రశ్నిస్తున్నాడు. ఈయన మాస్కో మానసాలకు పక్షపాతియని లోకవిదితం.

ఇట్లావుంది కథ—ముందేమవుతుందో మరి!


---

## లఘు విమర్శలు

(3వ పేజీ తరువాయి)

మొత్తం దబ్బు కలిగివుండినారు. అప్పటినుండి యిప్పటివరకు, ఆతనిఖర్చులు ఆతని ఆదాయానికి మించి జరగలేదు. అందువల్ల ప్రధాని కార్యదర్శిగా మత్తయ్ తన పదవిని స్వప్రయోజనంకోసం వినియోగించుకోలేదు. ఆతను నిర్దోషి. - యిదీ విచారణ జరిపిన క్యాబినెట్ సెక్రెటరీ వెలిబుచ్చిన అభిప్రాయం. దీనితో ఆడిటర్ జనరల్ ఏకీభవించారు. ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ సమర్థించారు. ప్రధాని నెహ్రూగారు ఆమోదించారు.

యింతమంది పెద్దలు ఆలోచించి, విచారించి, పరిశీలించి యిచ్చిన తీర్పును మనమూ ఆమోదించక తప్పదు. కాని, లక్షలకొద్దీవున్న ఒక ధర్మనిధికి, యీ వివాదం సందర్భంలో తప్ప, అంతకుక్రితం లోకానికి తెలియని మత్తయ్ తల్లి పేరమ్మ పేరు పెట్టవలసిన అవసరమేమి కలిగిందో, యిన్ని సంజాయిషీల తర్వాత, యింత విచారణ తర్వాతకూడా సబబైన, విమర్శకులను నమ్మించగల కారణం వెల్లడికాకపోవడం గమనించక తప్పదు. పేరుపెట్టడంలో వివేకహీనంగా ప్రవర్తించారని మొరార్జీ వెలిబుచ్చినంత మాత్రాన ఆ సందేహం నివృత్తి అవుతుందా?




Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thippurajuvari Street, Nellore.